

# అడల్ట్స్ ఓన్లీ కథ A

# పున్నమి చంద్రుడు

''నిన్నిలా కౌగిలించుకొని పదిరోజులౌతోంది, ఒక ముద్దూ లేదు ముచ్చటా లేదు. ఇక నా వల్ల కాదు'' అంటూ ఆమెను తన కౌగిట్లో బంధించాడు.

''ఏవండోయ్ శ్రీవారు! టిఫిన్ చేద్దురు రండి'' గదిలోకొస్తూ పిలిచింది చందన. అప్పుడే స్నానం చేసి వచ్చినట్లుంది, కురులింకా ఆరలేదు. లెమన్‌గ్రీన్ శారీ ఆమె పచ్చని నునుపైన దేహానికి అల్లుకొని మురిసిపోతోంది.

అసహనంగా కూర్చొని రిమోట్‌తో టీవీ ఛానెల్స్ తిరగేస్తున్న చంద్రహాస్ ఆమెను చూసి నిట్టూర్చాడు. ఆ నిట్టూర్పులో ఎన్నో భావాలు! అవి ఆమెకు మాత్రమే అర్థమవుతాయి.


అర్థమయినా కానట్టు ముఖం పెట్టీ- ''అక్కడ నాన్నగారూ, బాబాయీ, అన్నయ్య వాళ్లు టిఫిన్‌కి కూర్చొని మిమ్మల్ని పిలుస్తున్నారు'' చెప్పింది.

అతని చూపు- దొండపండులా ఎర్రగా గులాబీ మొగ్గల్లా ముచ్చటగా ఉన్న ఆమె పెదాల మీదే కేంద్రీకృతమయింది. అది ఆమె గమనించినా, గమనించనట్టూ-

''త్వరగా రండి! అవతల నాకు చాలా పనులున్నాయి. పెళ్లింట్లో ఇలా పట్టింపులకు పోకూడదు'' రిక్వెస్ట్‌గా చెప్పింది.

అతను లేచొచ్చి ఆమె నాజూకయిన నడుం చుట్టూ చేతులు వేసి ఆమెను అమాంతం దగ్గరకు లాక్కున్నాడు.

''అయ్యో! వదలండీ ప్లీజ్! ఎవరన్నా వచ్చేస్తారు'' అతని పట్టు నుంచి విడిపించుకునేందుకు ప్రయత్నిస్తూ భయంగా చెప్పింది.



యం.డి. యస్దాన్



తన్మయంగా కళ్లు మూసుకుందామె. కానీ అది ఒక్క క్షణమే. ఆ వెంటనే తేరుకుని మళ్లీ తప్పించుకునే ప్రయత్నాన్ని పునఃప్రారంభించీ- ''ఏం చేయమంటారు? నా తోబుట్టువు పెళ్లికి ఆమాత్రం ముందు రావడం తప్పా?'' అడిగింది.

''అదీ తప్పని నేనన్నానా? ఇలా నాతో తప్పించుకొని తిరగడం మాత్రం చాలా పెద్ద తప్పు'' పాలశంఖం లాంటి ఆమె మెడవంపులో ముద్దుల ముద్రలు ఏకధాటిగా వేస్తూ అన్నాడు.

''నేనొచ్చి ఇన్ని రోజులయితే ఆఫీసుందంటూ నిన్న రాత్రికొచ్చారు. అప్పటికే ఇల్లు పెళ్లికొచ్చిన దగ్గరి బంధువుల్తో నిండిపోయింది. ఇక మనకు ఏకాంతం ఎలా దొరుకుతుంది?'' అతని చెవి దగ్గర గుసగుసగా చెప్పింది. ఆమె స్వరంలో విరహ బాధను స్పష్టంగా గమనించాడతను.

''మనకు ఏకాంతం కల్పించాలన్న ధ్యాస మీ పెద్దవాళ్లకుండాలి. మన పెళ్లి జరిగి సంవత్సరాలు కాలేదు. నెలలే అయ్యాయి'' మృదువయిన ఆమె చెక్కిలిని మునిపంట నొక్కుతూ అన్నాడు.

''సరేలెండి! అసలే వాళ్లు పెళ్లి హడావిడిలో సతమతమవుతుంటే ఇంకా మన ఏకాంతం గురించి ఆలోచించే తీరికెక్కడిదీ? అయినా ఈరోజూ రేపూ ఓపిక పట్టలేరా? మనింటికెళ్లాకా స్వామివారికి వడ్డీతో సహా శృంగార నైవేద్యం సమర్పించుకుంటానుగా''

''ఇంకా రెండు రోజులా? ఈ విరహాన్ని ఇక ఒక్క క్షణం కూడా ఓపలేను'' అంటూ ఆమె ఎదలో తలదాచుకున్నాడు. ఆమె మత్తుగా అతని తలను తన ఎదకు హత్తుకుంటున్న వేళ తలుపు దగ్గర అడుగుల చప్పుడు వినీ అతన్ని దూరంగా నెట్టి వేసింది. బ్యాలెన్స్ లేకుండా నిలబడి ఉన్న అతను 'దబ్బున' మంచం మీద పడ్డాడు.

పైట సర్దుకుంటూ తలుపువద్దకు చూసిన చందనకు తన అన్నయ్య కూతురు నాల్గేళ్ల శ్రావణి కనిపించింది.

''ఏమిటత్తయ్యా! మావయ్య పడిపోయాడా? షేమ్! షేమ్!'' అంటూ అల్లరిగా నవ్వుతూ క్లాప్స్ కొట్టింది.

చంద్రహాస్ ముఖం బేలగా మారిపోయింది.

అది చూసి చందనకు జాలనిపించీ కళ్లతోనే 'సారి' చెప్పింది.

''టిఫిన్‌కి రమ్మంటున్నారు మీరిద్దర్నీ'' చెప్పింది శ్రావణి.

★ ★ ★

వంటింట్లో కూరగాయలు తరుగుతూ తన వదినకు సాయం చేస్తోంది చందన. ఇంతలో అక్కడకు చంద్రహాస్ వచ్చాడు.

''ఏం కావాలి బాబూ?'' అడిగింది చందన వదిన లక్ష్మి.

''అదీ...మంచి నీళ్లండీ'' చెప్పాడు.

''మీ ఆయనకు దప్పికయిందంట. ఆ సంగతి కాస్త చూడమ్మ మరదలు పిల్లా. ఇందాకనగా బాబును పడుకోబెట్టాను. లేచాడేమో చూసొస్తాను'' ముసిముసిగా నవ్వుతూ అక్కడ నుంచి వెళ్లిపోయిందామె.

అతనివైపు చిరుకోపంగా చూస్తూ- ''ఏమిటి మీరు? నేనెక్కడుంటే అక్కడకొచ్చేస్తారు? అసలే నేను మిమ్మల్ని కొంగుకు ముడి వేసుకున్నాననీ నన్నందరూ ఆటపట్టిస్తున్నారు తెలుసా?'' అంది.

''ఇందులో ఆట పట్టించడం ఏముందీ? వాళ్లు చెప్పింది నిజమేగా?'' ఆమె పక్కనొచ్చి నిలబడ్డాడతను. ఆమె సింక్‌లో చేతులు కడుక్కొని కుండలోనుంచి చల్లని మంచి నీళ్లు గ్లాసులో ముంచి అతనికి అందించింది ప్రేమగా.

అతను ఆమె వైపు మురిపెంగా చూస్తూ- ''క్షీరసాగరాన్ని మథించి దేవతలు అమృతాన్ని తీస్తే ఆ అమృతాన్ని మథించీ బ్రహ్మ నిన్ను సృష్టించినట్లున్నాడు'' గ్లాస్ అందుకోకుండానే చెప్పాడు.

''హలో శ్రీవారు! ఇది మన బెడ్‌రూమ్ కాదు. మీరు కాస్తా ఆ భావావేశాన్ని తగ్గించుకొని ఈ గ్లాసందుకుంటారా?''

''తేనెలోముంచి తీసినట్లున్న నీ పెదాలూరిస్తూంటే నన్ను మంచినీళ్లు తాగమనడం భావ్యమా?''

## షాక్ తిన్న ప్రియాంక

**ఐత్‌రాజ్ సినిమా తర్వాత అందాలతార ప్రియాంకాచోప్రా స్టార్ తిరిగిపోయినట్లుంది. ఎందుకంటే ఆమె ఇప్పుడు హాట్ ఫేవరెట్‌గా మారిపోయింది. కొలంబోలో మొన్నామధ్య బాంబు పేలుడునించి బయట పడ్డ ఈ భామ ఇప్పుడు తన సత్తా చూపిస్తానంటోంది. సినిమాల్లో చూసే సన్నివేశాల్ని నిజంగా కొలంబోలో చూడడం షాక్‌కి గురిచేసిందని, ఇది ఒక గుణపాఠం లాంటిదేనని చెబుతోంది ప్రియాంకా.**

''ముందు మీరిక్కడనుంచి వెళ్లండి మహాను భావా! మా పుట్టింట్లో నన్నిలా అల్లరి పెట్టడం మీకు న్యాయమా?''

''శృంగారానికి పుట్టినిల్లనీ మెట్టినిల్లనీ పట్టింపు లుండవు తెలుసా?'' ఆమె లేత నడుంను గిల్లి ఆమె కళ్లల్లోకి అల్లరిగా చూశాడు.

''అయ్యయ్యో! కూర మాడిపోతోంది'' అంటూ అక్కడకు లక్ష్మి వేగంగా రావడంతో అతను తడబడి ఆమెకు దూరంగా జరిగాడు.

''ఏమిటమ్మా నా చిట్టి మరదలా. కూరమా డిపోతున్న వాసన కూడా రాలేదా నీకు? అంతేలే ఇష్టసఖుడు సమీపంగా ఉంటే సముద్రాలు పొంగినా పట్టదనీ ఊరికే అంటారా?'' కొంటెగా చెప్పింది.

''చాల్లే వదిన!'' ఆమె చెంపలు కెంపులయి నాయి.

''ఇదిగో!'' అంటూ లక్ష్మి చందన చేతికి తాళాలు అందించింది.

''ఏమిటొదినా ఇవీ?''

''విడిదింటి తాళాలమ్మా! నువ్వు మీ ఆయన వెళ్లి విడిదిల్లు ఎలా వుందో చూసిరండి. అసలే మీ ఆయనకిక్కడ బోర్‌గా ఉన్నట్లుంది. అలా వెళ్లి వస్తే కాస్సేపు కాలక్షేపం అయినా అవుతుంది'' గరిటతో గిన్నెలో కలియబెడుతూ ఓరకంట చందనను గమనిస్తూ చెప్పింది.

''ఇంట్లో యింత పని పెట్టుకొని ఇప్పుడు అక్కడకెందుకొదినా?'' అంటున్న చందనను మింగేసేలా చూశాడు చంద్రహాస్.

''ఇక్కడి పనులు చూసుకునేదానికి చాలామం దున్నారు కానీ నువ్వలా వెళ్లిరా పో''

ఇంట్లోనుంచి బయటకురాబోతుంటే శ్రావణి ఎదురొచ్చి ''ఎక్కడికత్తయ్యా'' అడిగింది.

''నువ్వాడుకోవే! ఇప్పుడే వచ్చేస్తాము'' ఇబ్బందిగా చెప్పింది చందన.

''నేనూ రానా?'' ఉత్సాహంగా అడిగింది శ్రావణి. గతుక్కుమన్నాడు చంద్రహాస్. అటుగా వస్తున్న చందన అన్నయ్య ప్రసాద్ శ్రావణిని చూసి ''ఇలా రామ్మా'' అంటూ కూతురినేదో మాటల్లో పెట్టి లోపలకు పిల్చుకెళ్లాడు 'థాంక్స్ బావగారు' మనసులో అనుకున్నాడు చంద్రహాస్.

బయట వరండాలో వాలుకుర్చీలో నడుం వాల్చి విసన కర్రతో విసురుకుంటున్న చందన బామ్మ వీళ్లను చూసి- ''ఎక్కడికీ? అలా ఎండన పడి వెళుతున్నారూ?'' ఆరాతీసింది.

''అదీ..విడిదింటి దాకా వెళ్ళొస్తాము బామ్మా!'' విసుగ్గా చెప్పింది చందన.

''ఇప్పుడెందుకే! సాయంత్రం వెళ్లొచ్చుగా?'' రాగాలు తీసిందావిడ. చందనకు ఏం చెప్పాలో అర్థంకాక చంద్రహాస్ వైపు భయంగా చూసింది. కిటికీలో నుంచి ఇది గమనించిన లక్ష్మి తన అత్తగారికి చెప్పడం, ఆ అత్తగారొచ్చి ఈ పండు ముసలత్తగారికి చెవిలో ఊదటం పళ్లూడిపోయిన బోసినోరుతో ఆమె ముసిముసి నవ్వులు నవ్వడం అదే గ్రీన్ సిగ్నల్ అనీ వీళ్లు బయటపడ్డం చక చకా జరిగిపోయాయి. సిగ్గుతో ముడ్చుకుపోయింది చందన. అతను ఆమె చిటికెన వేల్ని పట్టుకున్నాడు. ఆమె అతని వైపుకోపంగా చూస్తూ- ''చూడండి! మీవల్ల ఇంట్లో అందరికీ తెల్సిపోయింది. ఇప్పుడు నేను వాళ్లముందు తలెత్తుకొని తిరగ్గలనా?''

రొమాంటిక్‌గా నవ్వి- ''సారీరా!'' గోముగా అన్నాడు. ఆ విధంగా ఎట్టకేలకూ ఆ యువజంట విడిదిల్లు చేరుకున్నారు. అతను తలుపు గడియ పెట్టి ఆమెను తన కౌగిలిలో బంధించాడు.

అతని గాఢకౌగిలిలో ఉక్కిరిబిక్కిరయిందామె. ''నీకో విషయం చెప్పనా?'' ఆమె చెవి దగ్గర గుసగుసగా అన్నాడతను. చెప్పమన్నట్టు అతని కళ్లల్లోకి విరహం నిండిన కళ్లతో చూసిందామె.

''అయ్.. లవ్.. యు'' అమె చెవి మీద చిరు ముద్దుపెట్టాడు. ఆమె కిసుక్కున నవ్వింది.


Santhigiri®

గురుచరణం శరణం

Discover Andhra Pradesh THE KOHINOOR OF INDIA

శాంతిగిరి ఆయుర్వేద మరియు సిద్ధ వైద్యశాల

(కేరళ శాంతిగిరి ఆశ్రమం యొక్క అనుబంధ సంస్థ)

ఇం.నెం.4, పావని విల్లాస్, ద్వారకాపురి, హైదరాబాద్-500 082 ఫోన్: 040-23323373

పర్యాటకశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సమన్వయంతో

కేరళ నుండి ప్రామాణికమైన సంస్థ



- అన్ని రోజులలో 6.00am నుండి 7.30pm వరకు తెరచి ఉండును.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఎక్సలెన్స్ అవార్డు.
- అత్యంత స్వచ్ఛమైన మరియు సాంప్రదాయ పద్ధతులు.
- కేరళ నుండి పంచకర్మ థెరపిస్ట్ మరియు అంకితభావం గల అర్హులైన, అనుభవం గల మరియు ప్రత్యేకంగా శిక్షణపొందిన డాక్టర్లు.
- దాదాపు అన్ని రుగ్మతలకు మంచి మందులు మరియు చికిత్స లభించును.
- సాధారణ పునర్శక్తిని కలిగించే వైద్య విధానం మరియు చికిత్స ప్యాకేజీలు కూడా లభించును.

ఆంధ్రప్రదేశ్‌లో ఇతర శాఖలు

కామినేని హాస్పిటల్, హైదరాబాద్: 040-30903890 నిజామాబాద్: 08462-221039 కడప: 08562-256302

హార్సలీ హిల్స్: 08571-279302 విశాఖపట్నం: 0891-2799068 విజయనగరం: 08922-287468 విజయవాడ: 0866-5533098

sri anu ads

''అయ్ టూ! చెప్పాల్సింది పోయి అలా నవ్వుతున్నావేమిటే?'' అడిగాడు.

''నాకు అబద్ధాలు చెప్పడం రాదు బాబూ!'' మళ్లీ నవ్వింది.

మనోహరంగా ఉన్న ఆమె నవ్వును మురిపెంగా చూస్తూ- ''నేను చెప్పింది అబద్ధమా?'' చిరుకోపంగా అడిగాడు.

''శ్రీమతంటే ప్రేమున్నవారు ఇలా ఇబ్బంది పెట్టరుగా?''

ఠక్కున ఆమెను వదిలేశాడతను. ''అంటే! నేను నిన్ను ఇబ్బంది పెడుతున్నానా?'' చిన్నబుచ్చుకున్నాడు, బుంగమూతి పెట్టాడు.

ఆమె చిరుమందహాసం చేసి అతని గుండెల మీదకు వాలి- ''రెండు రోజులు ఊరుకుంటే పౌర్ణమి వస్తుందిగా'' అంది.

ప్రతి పౌర్ణమి రాత్రీ వాళ్ల శృంగారానికి స్పెషల్ నైట్ మరి!''ఇది పౌర్ణమికి రిహార్సల్స్!'' ఆమె మెడ వంపులో అతని పెదాలు ప్రణయగీతాలాపన చేస్తున్నాయి.

''ఇక చాలు కానీ, వెళ్దాం పదండి'' అతన్ని విడిపించుకుంటూ చెప్పింది.

''ఇదన్యాయం!''

''ఎంత ఎంత యడమయితే అంత తీపి కలయికట''

''యడమయింది చాలు. ఇక ఒకటౌదాం!'' ఆమెను వెనుకనుంచి కౌగిలించుకున్నాడు.

''వద్దు! ఇప్పటికే మీ మూలాన అల్లరయింది చాలు. ఇక ఈ అవతారంతో ఇంటికెళ్లామంటే అంతే సంగతులు''

''అదేం కాదు! మీ వదినగారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చే కదా పంపించారు? మనకు బోలెడంత టైముంది ఫ్రెష్ అయి వెళ్దాం'' ఆమెని పొదివి పట్టుకున్నాడు.

''ఈసారి నుంచి నేను మా పుట్టింటికి రాను బాబు!'' సుఖస్వాదన చేస్తూనే చెప్పింది.

''ఏం పాపం?''

''మీ వల్లే!''

''నేనేం చేశాను?''

''చేస్తున్నది చాలదా?'' అతని చిలిపి చేష్టలకు పరవశిస్తూ చెప్పింది.

''తప్పంతా నా మీదే తోసేస్తున్నావు. నీకో విషయం తెలుసా? ఒక మగాడు కాళిదాసయినా, దేవదాసయినా అందుకు కారణం ఒక ఆడదే అయి వుంటోంది. నేనిలా తొందరపడుతున్నానంటే అందుకు కారణం కవ్విస్తోన్న నీ అందమేగా?'' ఆమెను తన వైపునకు తిప్పుకున్నాడు.

ఆమె ఏదో చెప్పబోయింది. అతనా అవకాశం ఇవ్వలేదు, పెదాలను మూసేసాడు. తన పెదాలతో ఆమె తమకంగా అతని జుట్టు పట్టుకొని కాళ్ల మునివ్రేళ్లమీద పైకి లేచింది.

అలా ఆ యువజంట మన్మథసామ్రాజ్యంలో ప్రవేశించి ఈ జగాన్నే మర్చిపోతున్న వేళ తలుపు మీద చప్పుడయింది.

ముందుగా ఆమె తేరుకుంది. చప్పుడు మళ్లీ వినిపించేసరికి గబ గబా పైట సర్దుకొని వెళ్లి తలుపు తీసింది.

ఎదురుగా ఒక ముసలావిడ!

''ఏమిటి అమ్మాయి! విడిదింటికి లోపల్నుంచి గడియపెట్టావూ?'' లోనికొస్తూ ఆరా తీసింది.

''అదీ...ఆ! సాయంత్రం పెళ్లికొడుకువాళ్లు వస్తున్నారుగా.. అన్ని వసతులూ సరిగ్గా ఉన్నాయో లేదో చూస్తున్నాము''

''ఉదయాన్నే మీ అన్నయ్య వచ్చి చూసెల్లాడుగా? అయినా పక్కనే నేనున్నానుగా? మంచినీళ్లు కూడా ఉదయమే పట్టి పెట్టి ఇప్పుడే వంట చేసేదానికి వెళ్లాను. ఇప్పుడొచ్చి చూస్తే తలుపుకి తాళం లేదు ఏ పిల్ల వెధవల పనో అనుకున్నాను'' అంటూ నేలమీద కూర్చుంది.

గాలి తీసిన బెలూన్‌లా అయిపోయింది చంద్రహాస్ పరిస్థితి! 'ఏదో చెప్పి ఆవిడ్ని ఇక్కడనుంచి తరిమేయి' కళ్లతోనే వేడుకున్నాడు చందనను.

''అసలు మీ తాతగారే బతికుంటేనా?'' అంటూ ప్రారంభించిందావిడ. అలా ఏదేదో చెప్పేస్తూనే ఉంది. అలుపన్నది లేకుండా పురాణం చెప్పినట్టూ చెప్పుకుపోతూనే ఉంది.

నిమిషాలు పరుగెత్తి గంటలవుతున్నాయి కానీ ఆమె మాత్రం అక్కడనుంచి ఇసుమంత కూడా కదల్లేదు. నాన్‌స్టాప్ బస్‌లా ఆమె నోరు కదుల్తూనే ఉంది. చంద్రహాస్‌కు ఓపిక నశించి చందనవైపు కోపంగా చూశాడు. 'నేనేం చేయనూ?' కళ్లతో నిస్పృహంగా చెప్పిందామె.

అతను విసురుగా అక్కడ నుంచి బయలుదేరాడు. ''ఎక్కడికీ? ఆగండీ నేనూ వస్తున్నాను'' చందన పిలుస్తున్నా పట్టించుకోలేదతను.

తల పట్టుకుంది చందన. ఎప్పుడూ తనమీద అతనికి ఇంత కోపం వచ్చి ఎరుగదు. ఆ ముసలావిడ్ని మింగేసేలా చూసింది చందన.

★ ★ ★

ఆకాశం నుదుటి మీద నిండుగా వెలిగిపోతున్నాడు పున్నమి చంద్రుడు. మేడమీదకు పాకిన సన్నజాజి పందిరి పక్కన పక్కపరిచింది చందన. రెండురోజుల నుంచి ఆమెతో ముభావంగానే ఉన్న చంద్రహాస్ ఆమెను పట్టించుకోకుండా పడుకొని చుక్కలు లెక్కపెడుతున్నాడు.

మిల్క్ వైట్ శారీ కట్టుకొని, చేతికి అదే రంగు మట్టిగాజులు వేసుకొని, కాళ్లకు మువ్వలున్న పట్టీలూ, తలనిండా తురుముకున్న మల్లెలతో రతీదేవికి ప్రతిరూపంలా మన్మథుడికే మత్తుగొలిపేలా ఉన్న చందనవైపు చూడనుకూడా చూడట్లేదతను.

ఆమె అతని ముఖం మీదకు వంగి అతని కళ్లల్లో ఆరాధనగా చూస్తూ ''వీలుకానప్పుడు వేధించీ, వీలయినప్పుడేమో టైమ్ వేస్ట్ చేస్తున్నారు. నైవేద్యం స్వీకరించండి స్వామి'' దొండపండులా ఎర్రగా ఉన్న పెదాలను అతని పెదాలకు దగ్గరగా పెట్టి చెప్పింది.

''సరే అయితే! ఈ సింగారమంతా మీ కోసం చేసుకొచ్చిందే. మీకే అక్కరలేదంటే నాకెందుకూ?'' అంటూ చీరను లాగేసి అతని ముఖం మీదకు విసిరింది. దుప్పటిని మీదకు లాక్కొని ఒక్కో వలువను వలచీ అతనికి కనబడేలా విసిరేసింది.

అతను ఓటమిని ఆనందంగా అంగీకరించీ, ఆ దుప్పటిలో దూరాడు. ఎన్నోరోజుల విరహం తన ప్రతాపాన్ని చూపించింది. అతను సముద్రుడయితే ఆమె గోదారి అయింది. ఆ సంగమానికి సాక్షి ఆ పున్నమిచంద్రుడే అయ్యాడు. 'సన్నజాజి పందిరి వేడి నిట్టూర్పులను తన చల్లని చిరుగాలి స్పర్శతో లాలించాలని విశ్వప్రయత్నం చేస్తోంది.

స్వేదంతో తడిసిన అతని నుదుటి మీద చుంబించి 'థాంక్స్' చెప్పిందామె.

''నా మీద కోపం వచ్చినా, ఆ కోపాన్ని మా చెల్లెలి పెళ్లిలో ఏమాత్రం చూపించకుండా దగ్గరుండీ అన్ని పనులూ చేసి పెట్టి మా అల్లుడు వెరీ గుడ్ అనీ మా అమ్మానాన్నల చేతా, మా చందన అదృష్టవంతురాలు అని మా బంధువులచేత అనిపించినందుకు'' అతని పెదాలకు చిరుముద్దును కానుకగా ఇచ్చింది.

నవ్వాడతను. ''పిచ్చి! నీమీద నాకు కోపం రావడం ఏమిటే? ఏదో కొద్దిగా డిస్సప్పాయింట్ అయిన మాట నిజమేకానీ.. అందుకనీ ఫూలిష్‌గా బిహేవ్ ఎలా చేస్తాను''

''ఆలుమగల మధ్య తొంభై శాతం తగువులు సెక్స్ దగ్గరే వస్తాయట కదా?'' అమాయకంగా అడిగింది.

''ఎవరు చెప్పారూ?''

''ఎక్కడో చదివాను''

''ఈమధ్యే నేనూ ఒకటి చదివాను. మొగుడు అలిగితే పెళ్లాం దరిచేరి లాలిస్తుందంట, ఆ లాలింపు మహరంజుగా ఉంటోందంటా'' కొంటెగా కన్ను గీటాడు.

''యూ!'' అంటూ అతని గుండె మీద పిడిగుద్దు గుద్దింది. అతను ఆమెను మళ్లీ తన కౌగిలిలో బంధించీ- ''పున్నమి చంద్రుడికీ శృంగారానికీ అవినాభావ సంబంధం ఉందట'' అన్నాడు.

ఆమె గువ్వలా అతని గుండెల్లో ఒదిగిపోతూ - ''నా పున్నమి చంద్రుడు- మీరేగా?'' పరవశంగా చెప్పింది. ☆